TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440




RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 100 | 30- 6 - 2024 ఆదివారం | పేజీలు : 6 | వెల.4/-

## ముఖ్యమంత్రి నా ఇజ్జత్ తీశారు

### మమతా బెనర్జీపై గవర్నర్ పరువునష్టం దావా

- బెంగాల్ గవర్నర్‌పై సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు
- రాజ్‌భవన్‌లోకి వెళ్లాలంటే మహిళలు భయపడుతున్నారని కామెంట్స్
- కలకత్తా హైకోర్టులో దావా వేసిన గవర్నర్ సీవీ ఆనంద బోస్



బెంగాల్‌లో గవర్నర్ వర్సెస్ ముఖ్యమంత్రి ఫైటింగ్ ముదురుతోంది. గవర్నర్ సీవీ ఆనంద బోస్, సీఎం మమతా బెనర్జీ మధ్య కొనసాగుతున్న వివాదం కోర్టు మెట్లెక్కింది. సీఎం మమత వ్యాఖ్యలు తన పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయని గవర్నర్ కలకత్తా హైకోర్టులో దావా వేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ఓ ప్రజాప్రతినిధి అనుచిత వ్యాఖ్యలు, ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం సరి కాదని గవర్నర్ తీవ్రంగా మండిపడ్డారు.

**అసలేం జరిగిందంటే..**

సెక్రటేరియట్‌లో జరిగిన ఓ మీటింగ్‌లో గవర్నర్ ఆనంద బోస్‌ను ఉద్దేశించి సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. రాజ్‌భవన్‌లో జరుగుతున్న అనుచిత కార్యక్రమాలు చూసి మహిళలు అక్కడికి వెళ్లడానికే భయపడుతున్నారని అన్నారు. గవర్నర్ నివాసంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇటీవల రాజ్‌భవన్‌లో జరిగిన ఘటనల గురించి తెలిశాక అక్కడికి వెళ్లాలంటేనే భయమేస్తోందని కొంతమంది మహిళలుతనకుచెప్పారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**లైంగిక వేధింపులపై కాంట్రాక్ట్ ఉద్యోగి ఫిర్యాదు..**

రాజ్‌భవన్‌లో తాను లైంగిక వేధింపులకు గురయ్యానని ఓ కాంట్రాక్ట్ ఉద్యోగిని ఈ నెల 2న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనను ప్రస్తావిస్తూ సీఎం మమతా ఈ వ్యాఖ్యలు చేశారు. దీన్ని తీవ్రంగా ఖండించిన గవర్నర్ ఆనంద బోస్.. సీఎం మమతా బెనర్జీపై కలకత్తా కోర్టులో పరువునష్టం దావా వేశారు. సీఎంతో పాటు టీఎంసీ లీడర్లు మరికొందరిపైనా గవర్నర్ దావా వేసినట్లు సమాచారం.

## జీఏడీలో రిపోర్ట్ చేయండి

- సీనియర్ ఐఏఎస్‌ల బదిలీ
- ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ సర్కారు

ముగ్గురు అఖిల భారత సర్వీసు అధికారులను సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టు చేయాలని ఆదేశిస్తూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఓఎస్డీ బి.అనిల్ కుమార్ రెడ్డి, ఏపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఇన్కాప్ ఎండీ నీలకంఠారెడ్డి, సంప్రదాయేతర ఇంధన వనరులు కార్పొరేషన్ ఎండీ నంద కిషోర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ ముగ్గురిని సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## దూసుకెళ్లిన లారీ

### తండ్రీ కొడుకుల మృతి

**నందిగామ,** కృష్ణా జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద.. జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులుచనిపోయారు. అర్ధరాత్రి సమయంలో పెద్ద శబ్దం రావడంతో ఇంట్లో నిద్రిస్తున్న తండ్రీ కొడుకులు రోడ్డు మీదకు వచ్చి ఏం జరిగిందని చూస్తున్న సమయంలో వారిపై నుంచి లారీ దూసుకెళ్లింది. స్పాట్ లోనే సంకు రామరాజు (38), సంకు మాధవరావు (55) మృతి చెందారు.

## మీ సంతోషమే మాక్కావాలి!

### పెన్షనర్లకు చంద్రబాబు లేఖ



"ఏ ఆకాంక్షలతో మీరు ఓటు వేసి మమ్మల్ని గెలిపించారో వాటిని నెరవేర్చడమే మా తక్షణ, ప్రథమ కర్తవ్యం" అని ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని పింఛన్ దారులకు బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల సమయంలో పింఛన్ అందుకోవడానికి మీరు పడ్డ అగచాట్లను ప్రత్యక్షంగా చూశానని.. అందుకే పెంచిన పింఛన్ డబ్బుల మొత్తాన్ని కూడా ఏప్రిల్ నెల నుంచే ఇస్తామని పేర్కొన్నారు. తాజాగా జులై 1వ తేదీన రాష్ట్రంలోని 28 వర్గాలకు చెందిన 65,18,496 మంది పింఛన్ లబ్ధిదారులకు ఇంటి వద్దనే పింఛన్ మొత్తాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు ఆ లేఖ ద్వారా తెలిపారు.


- పేదల సంక్షేమమే నా ధ్యేయం
- మూడు నెలలు మీరు పడ్డ కష్టాన్ని చూశా
- ఇకపై అటువంటి పరిస్థితి లేకుండా చేస్తా
- మీ గడప వద్దకే జులై మొదటి రోజున ఏడు వేల పింఛన్
- దివ్యాంగులకు 9 వేల రూపాయలిస్తాం
- సర్కారుపై ₹819 కోట్ల అదనపు భారం..
- అయినా.. మీ చిరునవ్వు కోసమే ఇదంతా చేస్తున్నాం

**మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే..**

మేనిఫెస్టోలో చెప్పినట్లు పింఛన్‌ను ఒకేసారి ₹1000 పెంచి ₹4000 ఇస్తున్నాం. దివ్యాంగులకు ₹3000 పెంచి ఇక నుంచి ₹6000 ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. మూడు నెలలకు పెంచిన ₹3000, జులై నెల పింఛన్ ₹4000 కలిపి మొత్తం ₹7000 మీ ఇంటికి తెచ్చి ఇస్తామని అన్నారు. సంక్షేమ పాలకుడు, సామాజిక పింఛన్ విధానానికి ఆద్యుడు అయిన స్వర్గీయ ఎన్టీఆర్ పేరును తిరిగి ఈ పింఛన్ల కార్యక్రమానికి పెట్టినట్లు వివరించారు.

**సమస్యలున్నా.. సంక్షేమం వైపే..**

ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని సీఎం చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలున్నప్పటికీ ప్రజా సంక్షేమం విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోమని అన్నారు. పింఛన్ల పెంపుతో ప్రభుత్వంపై నెలనెలా అదనంగా ₹819 కోట్ల భారం పడుతోందని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రజా శ్రేయస్సు కోసం ఈ నిర్ణయాన్ని వెంటనే అమల్లోకి తెచ్చినట్లు వివరించారు.



## కాంగ్రెస్ దిగ్గజ నేత డీఎస్ ఇక లేరు

### నేటి తెల్లవారు జామున గుండెపోటుతో మృతి





- హాస్పిటల్‌కు తీసుకెళ్తుండగానే కన్నుమూత
- సీఎంలు రేవంత్, చంద్రబాబుతో సహా పలువురు నేతల సంతాపం
- రేపు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, (ప్రభ న్యూస్):** ఉమ్మడి ఏపీలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సీనియర్ నేత.. మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ (డీఎస్76) గుండెపోటుతో చనిపోయారు. శనివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ప్రజల సందర్శనార్థం బంజారాహిల్స్‌లోనిఆయన నివాసంలో ఉంచారు. ఇవాళ సాయత్రానికి ఆయన మృతదేహాన్ని నిజామాబాద్‌లోని స్వగృహానికి తరలించనున్నారు. ఆదివారం సాయంత్రం నిజామాబాద్‌లో పూర్తి అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. డీఎస్ మరణవార్త తెలియగానే ఆయన పెద్ద కుమారుడు, మాజీ మేయర్ సంజయ్ నిజమాబాద్ నుంచి , మరో కుమారురు ఎంపీ అర్వింద్ ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చారు.



**అనారోగ్యంతో బాధపడుతూ..**

కొంతకాలంగా డీఎస్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. క్రిటికల్ సర్జరీ తర్వాత ఆయన హెల్త్ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. చాలా కాలంగా డీఎస్ ఇంటికే పరిమితం అయ్యారు. అంతేకాకుండా డీఎస్ ఎవరినీ కలవడం లేదు. చివరకు ఇవాళ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని చనిపోవాలన్నది ఆయన అంతిమకోరికగా చెప్పుకునే వారు. అలాగే ఇటీవల తన పెద్ద కుమారుడు, మాజీ మేయర్ సంజయ్‌ని పార్టీలో చేర్పించడానికి గాంధీ భవన్‌కు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీలో చేరారు. తుదకు కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే తన తుదిశ్వాశ వదిలారు. రాజకీయాల్లో తనదైన శైలితో విలక్షణ నేతగా గుర్తింపు పొందారు.

**రేవంత్, చంద్రబాబుతో సహా పలువురి సంతాపం..**

డీఎస్ మృతిపై పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు,బీఆర్ఎస్అధినేత కేసీఆర్,మాజీఉపరాష్ట్రపతివెంకయ్యనాయుడు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్.. పలువురు మంత్రులు సంతాపం తెలిపారు.

## పటాసుల ఫ్యాక్టరీలో భారీ పేలుడు

- ఘటనా స్థలంలోనే ముగ్గురు మృతి
- మరొకరికి తీవ్ర గాయాలు
- తమిళనాడు విరుద్ నగర్‌లో ఘటన

తమిళనాడులోని విరుద్‌నగర్ జిల్లా సత్తూర్‌లోని పటాకుల ఫ్యాక్టరీలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు చనిపోయారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసు బృందం ఘటనా స్థలానికి చేరుకుంది. స్థానికుల సహకారంతో మంటలను ఆర్పివేశారు. క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం ఎందుకు, ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని విరుదునగర్ జిల్లా కలెక్టర్ తెలిపారు.

## రెండు కార్లు ఢీకొని ఏడుగురి మృతి

నాగపూర్ ఎక్స్ ప్రెస్ వే పై జరిగిన ఘోరప్రమాదంలో ఏడుగురు చనిపోయారు. జల్నా జిల్లాలోని కడ్వంచి గ్రామానికి సమీపంలోనున్న సమృద్ధి హైవేపై రెండు కార్లు ఢీ కొన్నాయి . ఈ ప్రమాదంలో మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ ఘటనపై సమృద్ధి హైవే పోలీసులు, జల్నా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్రేన్ సహాయంతో ప్రమాదంలో నుజ్జైన రెండుకార్లను తొలగించారు.

## కోడేరులో బోల్తాపడిన బొలెరో

- 25 మందికి గాయాలు
- ముగ్గురు పరిస్థతి విషమం
- ప్రమాదసమయంలో వాహనంలో 45 మంది కూలీలు

**నాగర్‌కర్నూల్:** నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరులో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో వెళుతున్న బొలెరో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గోతిలో పడిపోయింది. దీంతో అందులో ఉన్న 25 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా సలానికి చేరుకుని స్థానికులతో కలిసి సహాయకచర్యలు చేపట్టారు. గాయపడీనవారిని దవాఖానకు తరలించారు. పది మందికి తీవ్రంగా గాయాలయ్యాయని, వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. ప్రమాద సమయంలో వాహనంలో 45 మంది ఉన్నారని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు



ఆలయ అభివృద్ధికి ₹30 కోట్లు

# భద్రకాళి టెంపుల్ డెవలప్ చేస్తాం

- మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు చేపడతాం
- దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు
- అమ్మవారికి ప్రత్యేక పూజలు..
- వరంగల్ జిల్లాలో పర్యటన

**వరంగల్:** భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ₹30 కోట్లతో ప్రణాళిక రూపొందిస్తున్నామని దేవాదాయ, ధర్మాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంత రావు అన్నారు. శనివారం వరంగల్ వచ్చిన ఆయన భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిపై అర్చకులతో చర్చించారు. ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించారు. ₹30 కోట్లతో భద్రకాళి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం ఆలయం పక్కన ఉన్న భూమిని పరిశీలించారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాలు శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జగన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ జే రాములు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కిరణ్మయి, దేవాలయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.




# సిరిసిల్ల పోలీసుల వినూత్న ప్రయోగం

- ఎస్పీ చొరవతో తగ్గిన ప్రమాదాలు
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎస్పీ అఖిల్ మహాజన్ చర్యలు
- రోడ్లపై పలు చోట్ల త్రీడి యానిమేటెడ్ ఫొటోలు
- ఆరు నెలల్లో గణనీయంగా తగ్గిన ప్రమాదాలు
- ఈ ఆలోచనా విధానాన్ని ప్రశంసిస్తున్న వాహనదారులు

**సిరిసిల్ల,** జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణతోపాటు ప్రమాదాల నివారణకు ఎస్పీ అఖిల్ మహాజన్ చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టి తద్వారా చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదా లు జరగకుండా వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు సిరిసిల్ల జిల్లాలో రెండు చోట్ల ఏర్పాటు చేసిన త్రీడీ యానిమేటెడ్ ఫొటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రధాన రహదారుల్లో ప్రమాదాల నివారణ,వాహనాల వేగం నియంత్రించేందుకు త్రీడీ యానిమేటెడ్ పెట్రో కార్, బ్లూ కోల్ట్ అధి కారి ఫొటోను సిరిసిల్ల పట్టణంలోని రగుడుచౌరస్తా, బోయినిపల్లి మండలం కొదురుపాక చౌరస్తాలో గత డిసెంబర్‌లో ఏర్పాటు చేశారు. రహదారిపై వెళుతున్న ప్రయాణికులు దూరం నుంచి ఈ యానిమేటెడ్ ఫొటోలను చూస్తే అక్కడ నిజంగా పోలీస్ వాహనం పక్కన కానిస్టేబుల్ ఉన్నట్టుగా కనిపిస్తుంది. దీంతో వాహనదారుల తమ వేగానికి కళ్లెం వేస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌కు ముందు ఈ రెండు ప్రధాన చౌరస్తాల్లో 36 మేజర్ ప్రమాదాలు జరిగాయి. ఆరు నెలల్లో ఒక్క మేజర్ ప్రమాదం కూడా జరగలేదు. పోలీస్ బాస్ ప్రయోగంతో గణనీయంగా ప్రమాదాలు తగ్గాయి. ఎస్పీ తీసుకుంటున్న చర్యలపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ కన్నుమూత

- నేటి ఉదయం ఆకస్మికంగా హై బీపీ
- మెరుగైన చికిత్సకు హైదరాబాద్ తరలిస్తుండగా మృతి



**ఆదిలాబాద్:** ఆదిలాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యుడు , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాథోడ్ రమేశ్ శనివారం కన్నుమూశారు. శనివారం ఉదయం ఉట్నూరులోని తన ఇంట్లో రక్తపోటు నిల్వలు పడిపోయి స్పృహ తప్పడంతో కుటుంబ సభ్యులు ఆదిలాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. మధ్యాహ్నం 12:30 గంటలకు మార్గమధ్యంలోనే కోమాకు వెళ్లి తుది శ్వాస విడిచారు. రమేష్ రాథోడ్ కొంతకాలంగా అధిక రక్తపోటు,కిడ్నీ వ్యాధులతో బాధపడుతూ ఢిల్లీలో ఉంటున్నారు. చికిత్స పొంది ఈ మధ్యనే తిరిగి వచ్చారు. అంతలోనే ఇలా చనిపోవడం కుటుంబ సభ్యులను బాధకు గురిచేస్తోంది.

### తిరుగులేని నేతగా ఎదిగిన రాథోడ్..

ఆదిలాబాద్ జిల్లా రాజకీయాలను శాసించిన రాథోడ్ రమేష్ జడ్పిటిసిగా,ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్గా, పార్లమెంటు సభ్యుడిగా సేవలందించారు. రాథోడ్ రమేష్‌కు భార్య సుమన్ రాథోడ్ ఒక పర్యాయం ఎమ్మెల్యేగా గెలుపొందారు..ఇక ఆయనకు ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతి పట్ల పలువురు నేతలు ప్రగాఢ సంతాపం తెలిపారు.



# సీనియర్ ఐఏఎస్‌లకు గ్రాండ్ సెండాఫ్

- రెండు రోజుల ముందే రిటైర్మెంట్
- ఒకే రోజు జవహర్‌రెడ్డితో సహా నలుగురు పదవీ విరమణ

ఏపీలో నలుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులు శుక్రవారం పదవీ విరమణ చేశారు. మాజీ సీఎస్ కేఎస్ జవహర్ రెడ్డితో పాటు పూనం మాలకొండయ్య, కె.వెంకటరమణారెడ్డి, హెచ్.అరుణ్‌కుమార్ రిటైరయ్యారు. ఈ నెల 30వ తేదీతో వారికి 60 ఏళ్లు పూర్తవుతాయి. 29, 30 తేదీలు శని, ఆదివారాలు సెలవు కావడంతో రెండ్రోజుల ముందే వారు పదవీ విరమణ చేశారు. సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

### కొత్త పోస్టింగ్ తీసుకున్న రోజే..

కాగా, పదవీ విరమణ నేపథ్యంలో జవహర్ రెడ్డి, పూనమ్‌కు ప్రభుత్వం గురువారం పోస్టింగ్‌లు ఇచ్చింది. దీంతో వారిద్దరూ శుక్రవారం ఆ శాఖల బాధ్యతలు స్వీకరించి ఆ సాయంత్రం పదవీ విరమణ చేశారు. ఇక ఈడబ్ల్యూఎస్ వెల్ఫేర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పోస్టింగ్ తీసుకున్న జవహర్ రెడ్డి రిటైర్ కావడంతో ఇన్‌చార్జిగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాముకు అదనపు బాధ్యతలు అప్పగించారు. జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న పూనం మాలకొండయ్య స్థానంలో పోలా భాస్కర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. సివిల్ సప్లయ్స్ కమిషనర్‌గా ఉన్న హెచ్.అరుణ్ కుమార్‌ను ప్రభుత్వం రిలీవ్ చేసింది. ఆయన స్థానంలో ఎవరినీ నియమించలేదు.

# రాజీనామా చేసినా వీసీని వదిలిపెట్టం

- అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు
- వైసీపీ కార్యాలయంగా మార్చేసిన ప్రసాదరెడ్డి
- అక్రమాలపై దర్యాప్తు
- ఏయూలో రాజకీయాలు చేస్తే ఊరుకోం : గంటా
- వీసీ రాజీనామాతో పూర్వ విద్యార్థుల సంబరాలు



**విశాఖపట్నం :** ఆంధ్రా యూనివర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని మాజీ వీసీ ప్రసాదరెడ్డిపై అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ ధ్వజమెత్తారు. వీసీ ప్రసాదరెడ్డి రాజీనామా చేసినా ఏయూలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు చేయిస్తామని చెప్పారు. ఇప్పటికే ఈ అక్రమాలపై గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. రాజీనామా చేసినప్పటికీ వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ స్టీఫెన్‌సన్ రాజీనామాల నేపథ్యంలో పూర్వ విద్యార్థులు వర్సిటీకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఎంపీ సీఎం రమేశ్‌తో పాటు ఎమ్మెల్యేలు విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ తదితరులు వర్సిటీకి చేరుకుని పరిశీలించారు. వర్సిటీకి వచ్చిన నేతలకు ఏయూ విద్యార్థులు, పరిశోధకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ మాట్లాడుతూ.. ఆంధ్రా యూనివర్సిటీ నుంచే వైసీపీ కార్యకలాపాలు నడిచాయని ఆరోపించారు. ఏయూ వైసీపీ కార్యాలయంగా మారిందని విమర్శించారు. ఇక్కడ జరిగిన అవకతవకలపై జ్యుడిషియల్ ఎంక్వైరీ జరుపుతామని తెలిపారు.

### యూనివర్సిటీలో అనేక అక్రమాలు..

వర్సిటీలోని వైఎస్ విగ్రహం తొలగించడం తమకు పెద్ద పనేమీ కాదని పేర్కొన్నారు. అయితే ఉద్యోగ, విద్యార్థి సంఘాల అభిప్రాయం మేరకే దానిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏయూ ప్రతిష్ఠను మాజీ వీసీ ప్రసాదరెడ్డి దెబ్బతీశారని మండిపడ్డారు. మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఆంధ్రా యూనివర్సిటీలో అనేక అక్రమాలు జరిగాయని విమర్శించారు. వర్సిటీలో వైఎస్ విగ్రహం ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా పరీక్షలు పెట్టారని, నియామకాలు చేశారని ఆరోపించారు. అడ్డగోలుగా పదవులు పొందిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాజీ వీసీ ప్రసాదరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పారు. ఏయూలో మళ్లీ పూర్వ పరిస్థితులు రప్పిస్తామన్నారు. యూనివర్సిటీలో రాజకీయాలు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా రాజకీయాలు చేస్తామన్నా చంద్రబాబు ఊరుకోరని అన్నారు.

# గణాంకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## పిసి మహాలనా బీస్ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మన సాక్షి గొంతుక/న్యూస్ మెదక్ ప్రతినిధి

ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలో జరిగిన కార్యక్రమము లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొని పూలమాల గావించారు. ఈ జాతీయ గణాంక దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ప్రసంగిస్తూ గణాంకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని . జి ఎస్ డి పి ని కూడా మండల, డివిజనల్ స్తాయులో అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా చేయాలని. ఈ సందర్భంగా మండల ప్లానింగ్ అధికారులను ఉద్దేశించి చెప్పారు.తర్వాత ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో ముఖ్య ప్రణాళిక అధికారి బి. మాన్య నాయక్ ప్రసంగిస్తూ మండల ప్లానింగ్ అధికారులు, డివిజనల్ లెవెల్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఒక క్రమ పద్ధతిలో పనిచేసి గణాంకాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా పనిచేయాలని నివేదికలు నిర్దేశిత గడువు లోపల సమర్పించే విధంగా చూడాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా గణాంక అధికారి మాకం బద్రీనాథ్, ఉపగణాంకాధికారి సి హెచ్ సురేష్ సహాయ గణాంకాధికారి జి. సురేష్ మండల ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.



## పరిమితి లేకుండా రైతు భరోసా ఇవ్వాలి

మనసాక్షి గొంతుక/ న్యూస్ పాపన్నపేట

భూపరిమితి విధించ కుండా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని అన్నదాతలు డిమాండ్ చేశారు.శనివారం ప్రభుత్వం ఆదేశానుసారము పాపన్నపేట మండలం చీకోడు లో రైతు భరోసా పథకముపై అభిప్రాయ సేకరణ నిర్వ హించారు.ఈసమావేశానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు,సొసైటీ చైర్మన్ దత్త రాజు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా రైతు భరోసా కింద పెట్టుబడి సాయం సాగు చేసే రైతులందరికీ పరిమితి లేకుండా పథకం వర్తింప చేయాలని కోరారు.కౌలు రైతులకు భరోసా పథకం ఇవ్వాలన్నారు.పెట్టుబడి సాయం సకాలంలో రైతుకు అందేలా చూడాలన్నారు.కాగా మరి కొంత మంది రైతులు కేవలం 5 ఎకరాల వరకే పరిమితం చేయాలన్నారు, సమగ్ర సర్వే చేయించి వ్యవసాయేతర భూములను తొలగించి కేవలం సాగు భూములకు మాత్రమే ఇవ్వాలన్నారు.10 ఎకరాల వరకు పరిమితి విధించి పెట్టుబడి సాయం రైతు భరోసా కింద అందించాలని కొంత మంది తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.ఈ అభిప్రాయ వివరాలని రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని డీఏఓ తెలిపారు.ఈకార్యక్రమంలో సహకార శాఖ అల్లాదుర్గ్ క్లస్టర్ ఇంచార్జ్ ,సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టర్ ఫైజుద్దీన్, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ,ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను తొరగా పరిష్కరించాలి:: నవీన్ మిట్టల్ సి.సి.ఎల్.ఏ.





మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి మెదక్

పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను రానున్న 10 రోజులలో పరిష్కరించాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్,జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. నవీన్ మిట్టల్,చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మాట్లాడుతూపెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. జిల్లా కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో కొంత నెమ్మదించిన ప్రక్రియ ను వేగవంతం చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పెండింగ్ దరఖాస్తులను 10 రోజుల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ , రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్ , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని అన్నారు.ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు తో పాల్గొన్నారు.వీడియోకాన్ఫెరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూజూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ , రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్ , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి ,తూప్రాన్ ఆర్డిఓ జయ చంద్ర రెడ్డి , నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీ.వై.జె.ఎఫ్ మెదక్ జిల్లా సమావేశానికి అందరూ హాజరు కావాలి

మన సాక్షి గొంతుక /న్యూస్ పాపన్నపేట



టీ.వై.జె.ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు, వి,మధుసూదనాచారి. జులై 1న మెదక్ జిల్లా వెల్దుర్తి గ్రామంలోని శ్రీ బాలాజీ మినీ ఫంక్షన్ హాల్ లో జరగనున్న టీ.వై.జె.ఎఫ్ ఆత్మీయ సమ్మేళన సమావేశానికి మెదక్ జిల్లాలోని టీ.వై.జె.ఎఫ్ జర్నలిస్టులందరూ సకాలంలో హాజరు కావాలని ఆ జిల్లా అధ్యక్షుడు మధుసూదనాచారి,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ప్రవీణ కోరారు.ఈ సమావేశం టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్ పర్యవేక్షణలో జరగనుందని.ఈ సమావేశానికి టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు సార్,జిల్లా నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు.ఈ సమావేశంలో టీ.వై.జె.ఎఫ్ యూనియన్ కు సంబంధించిన విషయాలపై చర్చ సాగుతుందని కనుక ప్రతి ఒక్కరు కచ్చితంగా సకాలంలో హాజరై ఈ ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

## కోటపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఎరువుల దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

మన సాక్షి గొంతుక జూన్ 29 (చెన్నూర్)



చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలంలోని నిబంధనలకు విరుద్ధంగా కనీస సౌకర్యాలు లేకుండా నడుస్తున్నటువంటి ఫెర్టిలైజర్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుమ్మిడి గోపాల్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ కోటపల్లి మండలంలో విచ్చలవిడిగా ఒకొక్క ఊరికి మూడు నాలుగు ఎరువుల షాపులను ఏర్పాటు చేసుకొని ధనార్జనే ధ్యేయంగా చేసుకొని అధిక ధరలకు,విత్తనాలు,ఎరువులను అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ,ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నరు.ఇలాంటి వాటి పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తునం లేని యెడల సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామని,వారు అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

అందించిన

జంగిటి విద్యనాథ్

మన సాక్షి గొంతుక / బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన బందారం అంజమ్మ మృతిచెందగా మధ్యతరగతి కుటుంబం కావడంతో విషయాన్ని తెలుసుకున్న జంగిటి విద్యనాథ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బందారం క్రాంతి, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు జ్యోతి ఉమాపతి, గ్రామస్తులు శివయ్య, ధనంజయ,భద్రయ్య,నరసమ్మ, మల్లయ్య, సుదర్శన్ లు పాల్గొన్నారు.

# గీత కార్మికునికి ఎల్ఓసి అందజేసిన నాగపురి కిరణ్

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందినదూసరి కనకయ్య కు మంత్రి కొండా సురేఖ సహకారంతో 2,50,000. రూ. ఎల్ ఓ సి అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ . జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామ గీత కార్మిక కుటుంబానికి చెందిన దూసరి కనకయ్య కిడ్నీ సంబంధితవ్యాధితోబాధపడుతుండగా, వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా,నిరుపేద కుటుంబం కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే దేవాదయ మరియు అటవీశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండులక్ష యాభై వేల రూపాయల( 2,50,000 ) ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని భాదితుడు కనకయ్య కు నాగపురికిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ని మంజూరు చేయించిన మంత్రివర్యులు కొండా సురేఖకి మరియు నాగపురి కిరణ్ కుమార్ కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ , గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి , ఉపాధ్యక్షుడు కుంట్ల కమలాకర్, ప్రధాన కార్యదర్శి గుడుగుల సతీష్, యూత్



అధ్యక్షుడు బొజ్జ అభి గౌడ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు బుల్లి అజయ్ , మాజీ సర్పంచ్ ఏనుగుల ఓజోల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిలువేరు బిక్షపతి, పిట్టల శ్రీనివాస్, రాసురి రాజయ్య, ధర్మారం అయ్యాలం,మూసిని లక్ష్మయ్య ,లింగంపల్లి రాజు ,చింతల రవి,గంజి గోపాల్ , మరియు యూత్ నాయకులు నిడిగొండ శ్రీమణి చంద్ర , దుల్మిట సంజయ్ నంద, ముషిని అఖిల్, బొడ్డు శ్రీకాంత్ కుంట్ల గణేష్, గాగిలాపురం భాను ,మేక ఆంజనేయులు మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## వ్యాయామంపై అవగాహన కల్పిస్తూ 10 కిలోమీటర్ల పరుగు

మన సాక్షి గొంతుక / జనగామ

శారీరక వ్యాయామంపై అవగాహన కల్పిస్తూ జనగామ పట్టణ సీఐ, రఘుపతి రెడ్డి , ఎస్సై సృజన్ కుమార్ కానిస్టేబుల్ పోచయ్య,భానుచందర్ , జనగామ పట్టణ యువతి యువకు లు అందరితో కలిసి 10 కిలోమీటర్ల పరుగును విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ యొక్క పరుగు మినీ స్టేడియం వద్ద ప్రారంభమై జనగామ రైల్వే స్టేషన్ బ్రిడ్జి కోర్టు శామీర్పేట గ్రామం వరకు చేరుకొని తిరిగి కోర్టు బ్రిడ్జి రైల్వే స్టేషన్ మీదుగా మినీ స్టేడియం కు చేరుకోవడం జరిగింది. వ్యాయామంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని 10 కిలోమీటర్ల పరుగు పూర్తిచేయడం జరిగిందని వారు తెలియజేశారు.

## గణాంకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి పిసి మహాలనా బీస్ జయంతి వేడుకలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మన సాక్షి గొంతుక/న్యూస్ మెదక్ ప్రతినిధి




ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలో జరిగిన కార్యక్రమము లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొని పూలమాల గావించారు. ఈ జాతీయ గణాంక దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ప్రసంగిస్తూ గణాంకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని . జి ఎస్ డి పి ని కూడా మండల, డివిజనల్ స్తాయులో అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా చేయాలని. ఈ సందర్భంగా మండల ప్లానింగ్ అధికారులను ఉద్దేశించి చెప్పారు.తర్వాత ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో ముఖ్య ప్రణాళిక అధికారి బి. మాన్య నాయక్ ప్రసంగిస్తూ మండల ప్లానింగ్ అధికారులు, డివిజనల్ లెవెల్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఒక క్రమ పద్ధతిలో పనిచేసి గణాంకాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా పనిచేయాలని నివేదికలు నిర్దేశిత గడువు లోపల సమర్పించే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గణాంక అధికారి మాకం బద్రీనాథ్, ఉపగణాంకాధికారి సి హెచ్ సురేష్ సహాయ గణాంకాధికారి జి. సురేష్ మండల ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతిరెడ్డిని కలిసిన నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడుతిరుపతి రెడ్డిని శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలోజిల్లా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడుయువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,జనగామ మండలపీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం పుష్పగుచ్ఛంఅందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చనిపోయిన కుటుంబాలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

మన సాక్షి గొంతుక జూన్ 29 (చెన్నూర్)

చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామం లో దంతెల సదానందం వాళ్ళ తండ్రి,మరియు చకినారపు రాజు వాళ్ళ అమ్మ అనారోగ్యంతో చనిపోయినారు.చనిపోయిన కుటుంబాలను యూత్ కాంగ్రెస్ వాళ్లు,వాళ్లను పరామర్శించి,భరోసా కల్పించారు.వాళ్లకు పెద్దకర్మకు 25 కేజీల రైస్ బ్యాగ్ మరియు ఇంట్లోకి కిరాణా సామాన్లు అందించడం జరిగినది.ఇందులో చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ బుర్ర కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు గజ్జల అంక గౌడ్, పీఏసీ చైర్మన్ చల్ల రాంరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, పిల్లి మల్లీశ్వరి,గాలిపెల్లి తిరుపతి,దుర్గం లక్ష్మణ్,రాజేష్,రాజిరెడ్డి, గట్టన్నా,ఎల్లయ్య,మధునయ్య,తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతతో కూడిన ప్రగతి శ్రేయోదాయకం

### లయన్స్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (జూన్ 29):





ఏ సంస్థలోనైనా నాణ్యతతో కూడిన ప్రగతి శ్రేయో దాయకమని లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం రాత్రి జనగామలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ సంస్థలో కూడా నాణ్యతతో కూడిన ప్రగతి జరగాలని అదే శ్రేయో దాయకమని ఆయన ఆకాంక్షించారు.వెంకటరెడ్డి ఆస్ట్రేలియాలోని మేల్బోర్న్ లో జరిగిన 106వ అంతర్జాతీయ లయన్స్ మహాసభలో అవిభక్త వరంగల్ జిల్లా ప్రాంతానికి చెందిన 320 ఎఫ్ జిల్లా గవర్నర్గా పదవీ ప్రమాణ స్వీకారం చేసి వచ్చిన సందర్భంగా జనగామ ప్రాంతానికి చెందిన 7, 8 రీజియన్ ల లయన్స్ క్లబ్బుల ప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన సభకు 8 వ రీజియన్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.జిల్లా గవర్నర్ మాట్లాడుతూ లయన్స్ సంస్థ విశ్వవ్యాప్తంగా 200 పైగా దేశాలలో విస్తరించిందని ఇంకా మన సేవలు విస్తృత పరిచేందుకు సభ్యుల సంఖ్య పెంచాలని సంస్థ ఆశయమని అన్నారు.ఇందుకు అనుగుణంగానే ప్రగతి అటు సేవలోనూ ఇటు సభ్యత్వాల పెంపుదలోను సాధించాలని ఆయన అభిలాషించారు.జిల్లా ప్రణాళిక అమలు చేయుటలో సభ్యులందరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో తొలుత 7 వ రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్ రెడ్డి స్వాగతం తెలిపారు.పూర్వ జిల్లా గవర్నర్లు కే.గోవింద్ రాజ్,డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి,డాక్టర్ కే రాజేందర్ రెడ్డి,టీ. లక్ష్మినరసింహారావు,కన్న పరశురాములు,సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి,రీజియన్ చైర్మన్ కదిరె రాజశేఖర్ రెడ్డి, పూర్వ రీజియన్ చైర్మన్ లు అల్లాడి ప్రభాకర్ రావు ఏ నర్సిరెడ్డి,వై.సంజీవరెడ్డి తదితరులు ప్రసంగించారు.ఈ ప్రాంతానికి చెందిన వివిధ క్లబ్బుల సారథులు, ప్రతినిధులు జిల్లా గవర్నర్ ను ఘనంగా సన్మానించారు.ఇంకా ఈ సమావేశంలో రీజియన్ కార్యదర్శులు పప్పు వెంకటరెడ్డి కన్నా శ్రీనివాసు, జోన్ చైర్మన్ ఫజ్జురి జయహరి తదితరులు పాల్గొన్నారు. జోన్ చైర్మన్ శ్రీభాశ్యం రఘు వందన చేశారు.తొలుత రవీందర్ రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన హరితారం కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వెంకట్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.

జిల్లా హానరరీ కమిటీ సమావేశంలో........

అనంతరం ఆబాద్ లయన్స్ భవన్ లో తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అధ్యక్షతన జరిగిన జిల్లా హానరరీ కమిటీ జూన్ నెల సమావేశంలో జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన ప్రయాణ విశేషాలతో పాటు అంతర్జాతీయ మహాసభ విశేషాలను సమావేశంలో ఆయన వివరించారు.అన్ని స్థాయిలలో మిషన్ 1.5 సభ్యత్వ గ్రోత్ గురించి అందరూ శ్రద్ద వహించి 2027వ సంవత్సరాంతానికి చేయాలనే లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ప్రస్తుత జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వర రావు, ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ డా. చంద్రశేఖర్ ఆర్యా,సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ ఎన్.సుధాకర్ రెడ్డి,పూర్వ జిల్లా గవర్నర్ లు డా.కే. సుధాకర్ రెడ్డి,కె.గోవింద్ రాజ్,డా.కె. రాజేందర్ రెడ్డి,డా. డి.లవకుమార్ రెడ్డి,పొట్లపల్లి శ్రీనివాసరావు,టి. లక్ష్మీ నరసింహ రావు, ముచ్చ రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బఅస్వస్థత గా ఉన్న సీనియర్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కాసం ఆంజయ్య గృహం వెళ్లి జిల్లా గవర్నర్, పూర్వ జిల్లా గవర్నర్ లు ఆయనను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకుని శేష జీవితమంతా లయన్స్ సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆశించారు.

## మెగా టెక్స్‌టైల్ పార్క్‌తో

# ఉపాధికి చాన్స్

**పరిశీలించిన సీఎం రేవంత్, మంత్రులు**

- టెక్స్‌టైల్స్ పార్క్ పనులు స్పీడప్ చేయాలని ఆదేశాలు
- భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం
- ఆ గ్రామాలన్నీ కలపి ఒక పంచాయతీగా ఏర్పాటు
- వన మహోత్సవంలో మొక్కలు నాటిన సీఎం, మంత్రులు
- సంగెం మండలం చింతలపల్లి, శాయంపేట గ్రామాల్లో రేవంత్ పర్యటన





ఉమ్మడి వరంగల్ ప్రతినిధి (ప్రభ న్యూస్) : కాకతీయ మేగా టెక్స్ టైల్స్ పార్క్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కె.రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం వరంగల్ జిల్లా సంగెం మండలం చింతలపల్లి, శాయంపేట, ఊకలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కాకతీయ మేఘ టెక్స్ టైల్స్ పార్కును సందర్శించారు. టెక్స్ టైల్స్ పార్కుల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. భూ నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. 1200 నుంచి 1400 వరకు భూ నిర్వాసితులు ఉన్నారని, నిర్వాసిత పునరవాస ప్రాంతాలను కలిపి ఒక పంచాయతీగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ పంచాయతీలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

**సీఎం రేవంత్‌కు ఘన స్వాగతం**

వరంగల్ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. మండలంలోని చింతలపల్లి, శాయంపేట ఊకలులో ఏర్పాటు చేసిన కాకతీయ మేఘ టెక్స్ టైల్స్ పార్క్‌కు ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకున్నారు. ఇక్కడకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే లు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

**వనమహోత్సవం..**

టెక్స్‌టైల్స్ పార్కులోని ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఆయనతోపాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, సీతక్క, కోమటి రెడ్డి వెంకట రెడ్డి తదితరులు మొక్కలు నాటారు. అనంతరం మరికొన్ని టెక్స్‌టైల్స్ పార్కులను సీఎం సందర్శించారు. అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన పరిశీలించారు. వరంగల్ సెంట్రల్ జైల్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న 24 అంతస్థుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు.

## రేషన్ మాఫియాపై

# సీఐడీ విచారణ



ఆంధ్రప్రదేశ్ లో కాకినాడ అడ్డగా రేషన్ మాఫియా విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడిందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం విదేశాలకు ఎగుమతి చేసి వేల కోట్లు ఆర్జించారని మండిపడ్డారు. పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి రెండో రోజు శనివారం కూడా సమీక్ష జరిపారు. గత ప్రభుత్వ హయాంలో దోపిడీకి కొంతమంది అధికారులు కూడా సహకరించారని విమర్శించారు. రేషన్ అక్రమాలపై సీఐడీ విచారణ కోరతామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. కాకినాడలో 7615 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు చెప్పారు. కాకినాడ పోర్టు నుంచి ఇతర దేశాలకు రేషన్ సరకులు వెళ్తున్నాయని చెప్పారు. మంత్రి పర్యటన ఉందని తెలిసి 4 రోజులుగా అక్రమ బియ్యం తరలించారని చెప్పారు. అంతకుముందు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష జరిపి, గత వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. 'పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా గత ప్రభుత్వం రూ.36,300 కోట్లు అప్పు చేసింది. రైతులకు రూ.1,600 కోట్ల బకాయిలు చెల్లించకుండా వెళ్లిపోయింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై త్వరలోనే విధానపరమైన నిర్ణయం తీసుకుంటాం. కౌలు రైతులకు మేలు చేస్తాం' అని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

## మహానందిలో చిరుత సంచారం



ఉమ్మడి కర్నూల్ జిల్లాలో చిరుత పులి మళ్లీ ప్రత్యక్షమైంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మహానంది పరిసర ప్రాంతాల్లో చిరుత పులి సంచరించడంతో ఆ ప్రాంత ప్రజలు భయంతో వణికిపోతున్నారు. మహానందిలోని గోశాలలో చిరుతపులి రావడంతో భక్తులు గమనించి అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కాగా, ఇటీవల మహానంది ఆలయ పరిసర ప్రాంతంలో నాలుగు రోజుల క్రితం చిరుతపులి సంచారాన్ని గమనించిన స్థానికులు అటవీ శాఖ అధికారులకు ఫోన్ చేసి చెప్పగా.. అధికారులు చిరుత జాడలను గుర్తించి చిరుతపులి సంచారం నిజమేనని నిర్ధారించారు.

**సీసీ కెమెరాల్లో విజువల్స్..** చిరుత పులి మహానంది క్షేత్రంలోని పరిసర ప్రాంతంలోనే తిరుగుతుంది. అయితే చిరుతపులి అక్కడ సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరాల్లో విజువల్స్ రికార్డ్ అయ్యాయి. గోశాల వద్దకు చిరుత వచ్చి సంచరిస్తున్నట్లు అందులో స్పష్టంగా కనిపించిందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. అక్కడే కాసేపు తిరగడం కెమెరాల్లో రికార్డు అయింది. దీంతో అధికారులు అలర్ట్ చేశారు. మహానంది పరిసర ప్రాంతాల్లోని ప్రజలు ఎవరూ పెంపుడు జంతువులను బయటకు వదలొద్దని అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అలాగు మహానంది పుణ్యక్షేత్రంలో రాత్రి సమయాల్లో భక్తులు ఆరుబయట నిద్రించొద్దని మైకుల్లో అలర్ట్ చేశారు. గత నాలుగు రోజుల క్రితం కనిపించిన చిరుత.. మళ్లీ ప్రత్యక్షం కావడంతో భక్తుల్లో ఆందోళన నెలకొంది. కాగా, చిరుత సంచారంతో మహానందికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతోంది.

## మోదీ ప్రభుత్వానికి

# నితీశ్ కుమార్ మెలిక

### హోదా కావాలంటూ తీర్మానం



బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి మెలిక పెట్టారు. మోదీ ప్రభుత్వం కేంద్రంలో నిలబడటానికి నితీశ్ కుమార్, టీడీపీ ప్రధాన కారణం. ఈ క్రమంలో జేడీయూ పార్టీ సమావేశంలో కీలక తీర్మానం చేసింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని తేల్చి చెప్పింది. శనివారం ఆ పార్టీ జాతీయ కార్యవర్గం సమావేశమైంది. ఇందులో బీహార్‌కు ప్రత్యేక హోదా లేదా ఆర్థిక ప్యాకేజీని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీసుకు వచ్చిన తీర్మానాన్ని పార్టీ ఆమోదించింది. అలాగే, ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేసింది. పరీక్షల్లో అక్రమాలను నివారించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక, కఠినచట్టం చేయాలని కోరింది. పార్టీ సమావేశం అనంతరం జేడీయూ నేత ఒకరు మాట్లాడుతూ... బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ కొత్తదేమీ కాదన్నారు. రాష్ట్ర వృద్ధి పథాన్ని వేగవంతం చేయడం, సవాళ్లను పరిష్కరించడంలో ఇది కీలకమైన దశ అన్నారు.

## బంగాళాఖాతంలో

# అల్పపీడనం

- రానున్న రెండ్రోజుల్లో భారా వర్షా లు
- చురుకుగా కదులుతున్న రుతు పవనాలు
- తెలంగాణలో పలు జిల్లాల్లో వానలు



బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజులు పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ, కేరళ, ఏపీతో పాటు పలు రాష్ట్రాల్లో రెండు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఇదిలా ఉంటే కేరళలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు హెచ్చరికలను జారీ చేసింది. రుతు పవనాల ప్రభావంతో రానున్న రెండు రోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మహారాష్ట్ర - కేరళ తీరం వెంబడి ఉపరితల ఆవర్తన ద్రోణి ఏర్పడిందని వాతావరణ శాఖ పేర్కొంది. మధ్య గుజరాత్ పరిసర ప్రాంతాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో ఆరు జిల్లాల్లోని పాఠశాలలను మూసివేశారు.

**తెలంగాణలోనూ వానలు..**

తెలంగాణలో అల్పపీడనం ప్రభావంతో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాల పల్లి, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల్ , ఆదిలాబాద్, నిజామాబాద్ తో పాటు పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, జయంశంకర్ భూపాల్ పల్లి, కరీంనగర్ సిద్దిపేట్, సిరిసిల్ల, జనగామతో పాటు పలు జిల్లాలోని వర్షాలు కురిసాయి.




నెల రోజులుగా క్రికెట్ అభిమానులను అలరిస్తున్న ప్రపంచకప్ మహా సంగ్రామం నేటితో ముగియనుంది. ప్రపంచకప్ ట్రోఫీ కోసం మొత్తం 20 జట్లు పోటీ పడగా.. అందులో రెండు జట్లు మాత్రమే తుది పోరుకు అర్హత సాధించాయి. మిగతా జట్లు దశలవారిగా ఇంటి బాటపట్టాయి. ఇప్పుడు బార్బడోస్ వేదికగా భారత్-దక్షిణాఫ్రికా జట్లు ఫైనల్ ఫైట్‌కు సిద్ధమయ్యాయి. ఈ రెండు జట్లు కూడా అజేయంగా తుది పోరుకు చేరుకోవడంతో మ్యాచ్‌పై అందరి ఆసక్తి మరింతగా పెరిగింది. సఫారీ జట్టు తొలిసారి ప్రపంచకప్ ఫైనల్లో ప్రవేశించి చరిత్ర సృష్టించగా.. భారత్ రెండో ట్రోఫీ కోసం 17 ఏళ్లుగా ఎదురుచూస్తోంది.

# ఈ సారి.. వదలొద్దు

## నేడు టీ20 ప్రపంచకప్ తుదిపోరు

- ట్రోఫీ కోసం భారత్, దక్షిణాఫ్రికా అమీతుమీ
- రెండో వరల్డ్ కప్ ట్రోఫీ కోసం టీమిండియా కసరత్తు
- మొదటి టైటిల్ కోసం సఫారీల ఆరాటం
- స్టార్ నెట్‌వర్క్స్, హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం
- రాత్రి 8గం.లకు మ్యాచ్ ప్రారంభం

టీ20 ప్రపంచకప్ 2024 తుది దశకు చేరింది. టోర్నీలో అజేయంగా నిలిచిన రెండు జట్లు భారత్, దక్షిణాఫ్రికాలు వరల్డ్‌కప్ ట్రోఫీ కోసం ఫైనల్ ఫైట్ చేయనున్నాయి. దాంతో.. ఎవరు టైటిల్ నెగ్గుతారనేది సర్వత్రా ఆకస్తి నెలకొంది. నేడు బ్రిడ్జ్‌టౌన్ వేదికగా ఇరుజట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. సెమీఫైనల్లో పటిష్టమైన ఇంగ్లండ్‌ను చిత్తు చేసి టీమిండియా ఫైనల్లో అడుగుపెట్టగా.. మరోవైపు సంచలన జట్టు అఫ్ఘానిస్తాన్‌పై భారీ విజయంతో సఫారీ జట్టు టైటిల్ పోరుకు సిద్ధమైంది. 2007 తొలి సీజన్‌లో విశ్వవిజేతగా నిలిచిన భారత్ 17 ఏళ్ల నిరీక్షణకు తెరదించి రెండో ట్రోఫీ సొంతం చేసుకోవాలని చూస్తోంది.

### తొలి టైటిల్ కోసం..

మరోవైపు ఒక్కసారి కూడా ఐసీసీ ట్రోఫీ నెగ్గని సఫారీ జట్టు తొలిసారి ఫైనల్లో ప్రవేశించి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తమకు లభించిన సువర్ణావకాశాన్ని చేజారనివ్వకుండా తొలి వరల్డ్‌కప్ టైటిల్ కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉంది. దాంతో శనివారం ఇరుజట్ల మధ్య ఫైనల్ ఫైట్ హోరాహోరీగా జరగడం ఖాయమనిపిస్తోంది. టోర్నీ ఆరంభం నుంచే చిరస్మరణీయ ప్రదర్శనలతో రోహిత్ సేన అదరగొట్టింది. మరోవైపు దక్షిణాఫ్రికా మాత్రం తడబడుతూ ఇక్కడి వరకు చేరింది. ఓవరాల్‌గా చూస్తే ఇరుజట్ల లో టీమిండియాకు విజయ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని విశ్లేషకుల అంచనా. కానీ కీలకమైన ఫైనల్లో ఏ జట్టును కూడా తక్కువ అంచన వేయడం పెద్ద పొరపాటే. అందుకే రోహిత్ సేన కూడా దానికి తగ్గట్టు మంచి ప్రణాళికలు సిద్ధం చేసుకొని టైటిల్ వార్‌కు రెడీ అయింది.

### అన్ని విభాగాల్లో పటిష్టం..

ప్రస్తుతం టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్, అన్ని విభాగాల్లో గొప్పగా రాణిస్తోంది. ముఖ్యంగా బౌలింగ్‌లో భారత్ చాలా పటిష్టంగా ఉంది. బుమ్రా, అర్ష్‌దీప్, కుల్దీప్, అక్షర్ పటేలతో కూడిన బౌలింగ్ దళం టీమిండియా విజయాల్లో ముందు వరుసలో ఉంది. కఠిన సమయాల్లోనూ వీరు విజృంభిస్తూ జట్టుకు అండగా నిలిస్తున్నారు. మరోవైపు బ్యాటింగ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ మళ్లీ ఫామ్‌ను అందుకోవడం భారత్‌కు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. చివరి రెండు మ్యాచుల్లో అతడు విధ్వంసం సృష్టించారు. మరోవైపు సూర్య కుమార్, హార్దిక్, రిషభ్ పంత్ కూడా బాధ్యతగా ఆడుతూ బ్యాటింగ్ భారాన్ని మోస్తున్నారు. వీరితో పాటు శివం దూబే, అక్షర్ పటేల్, జడేజాలు కూడా అప్పుడప్పుడు బ్యాట్ ఝులిపిస్తూ జట్టుకు అండగా నిలిసు ్తన్నారు. మొత్తంగా టీమిండియా ఆల్ రౌండ్ ప్రదర్శనతో వరల్డ్‌కప్ ట్రోఫీకి అడుగు దూరంలో నిలిచింది.

### బలంగా సఫారీ జట్టు..

ఈసారి కూడా అందరూ కలిసికట్టుగా రాణిస్తూ టీమిండియాకు రెండో ట్రోఫీ దక్కడం ఖాయం. మరోవైపు సఫారీ జట్టు కూడా అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉంది. కెప్టెన్ మార్క్‌రమ్‌తో పాటు డికాక్, రీజా హెండ్రిక్స్, స్టబ్స్, క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌లతో కూడిన ప్రపంచ అగ్రశ్రేణి బ్యాటింగ్ లైనప్ దక్షిణాఫ్రికాకు సొంతం. మరోవైపు బౌలింగ్‌లోనూ రబాడా, నోర్జే, మార్కో జాన్సెన్, షంసీ, కేశవ్ మహరాజ్‌లతో కూడిన బౌలింగ్ దళం.. ఎలాంటి బ్యాటింగ్ లైనప్‌నైనా పడగొట్టగలదు. అందుకే సఫారీ జట్టును తక్కువ అంచనా వేయలేము.

### ముఖాముఖి ఇలా..

టీ20ల్లో దక్షిణాఫ్రికాపై భారత్‌దే ఆధిపత్యం ఉంది. భారత్‌దక్షిణాఫ్రికాలు ఇప్పటి వరకు 26 టీ20 మ్యాచుల్లో ముఖాముఖీగా తలపడ్డాయి. అందులో టీమిండియా 14 విజయాలు సాధించగా.. దక్షిణాఫ్రికా మాత్రం 11 మ్యాచుల్లోనే నెగ్గింది. ఒక్క మ్యాచ్ ఫలితం తేలలేదు. గతేడాది ఇరుజట్లు చివరిసారి తలపడగా అందులో భారత్ 106 పరుగుల తేడాతో సఫారీలను చిత్తు చేసింది. ఇక టీ20 వరల్డ్ కప్ సమరాల్లో భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఇరుజట్లు ఆరుసార్లు తలపడగా.. భారత్ నాలుగింట్లో విజయం సాధించగా.. సఫారీ జట్టు రెండు మ్యాచుల్లో గెలిచింది.

### ఈసారైనా దక్కేనా...

టీమిండియాను విజయపథంలో నడిపిస్తున్న భారత సారథి రోహిత్ శర్మ 12 నెలల వ్యవధిలోనే వరుసగా మూడోసారి భారత జట్టును ఐసీసీ ప్రపంచకప్ ట్రోఫీ ఫైనల్లోకి తీసుకెళ్లాడు. అయితే తొలి రెండు ప్రయత్నాల్లో మన జట్టుకు ట్రోఫీ అందించడంలో విఫలమైన రోహిత్ మూడోసారి మాత్రం భారత్‌ను విశ్వవిజేతగా నిలపాలని అందరూ కోరుకొంటున్నారు. రోహిత్ కెప్టెన్సీలో భారత జట్టు వరుసగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ), 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ప్రవేశించింది. కానీ, ఈ రెండు సార్లు కూడా ఆస్ట్రేలియా చేతిలో రోహిత్ సేనకు పరాభవం తప్పలేదు. అయితే ఈసారి సూపర్ 8లో ఆస్ట్రేలియాను చిత్తుచేసి రోహిత్ ప్రతీకారం తీర్చుకున్నాడు. ఇక గత టీ20 ప్రపంచకప్ సెమీస్‌లో టీమిండియాను ఓడించిన ఇంగ్లండ్‌తో ఈసారి రివేంజ్ తీసుకున్నాడు. ఇప్పుడు ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి భారత్‌కు రెండో టీ20 ప్రపంచ కప్ ట్రోఫీ అందించాలని ఆత్రుతగా ఉన్నాడు.

### తొమ్మిదో టైటిల్ ఎవరిదో

2007 నుంచి ఐసీసీ టీ20 ప్రపంచకప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఇపటి వరకు మొత్తం 8 సార్లు విశ్వసమరాలు జరుగాయి. అందులో భారత్ ఒక్కసారి వరల్డ్‌కప్ ట్రోఫీని ముద్దాడింది.

ఇంగ్లండ్ (2010-2022), వెస్టిండీస్ (2012-2016) జట్లు చెరో రెండు సార్లు విశ్వ విజేతలుగా నిలిచాయి. భారత్ (2007)తో పాటు పాకిస్తాన్ (2009), శ్రీలంక (2014), ఆస్ట్రేలియా (2021) తలోసారి వరల్‌కప్ ట్రోఫీలను గెలుచుకున్నాయి. ఇప్పుడు వెస్టిండీస్-యూఎస్‌ఏ వేదికలుగా 9వ సీజన్ (వరల్డ్‌కప్ 2024) పోటీలు జరుగుతున్నాయి. బార్బడోస్ వేదికగా జరిగే ఫైనల్లో భారత్- సౌతాఫ్రికాలు 9వ ట్రోఫీ కోసం అమీతుమీ తేల్చుకోనున్నాయి.

### తుది జట్ల వివరాలు (అంచనా):

**భారత్:** రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), సూర్య కుమార్ యాదవ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్, జస్ప్రీత్ బుమ్రా.

**దక్షిణాఫ్రికా:** క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), రీజా హెండ్రిక్స్, అయిడెన్ మార్క్‌రమ్ (కెప్టెన్), డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్/బార్ట్‌మన్, కగిసో రబాడా, అన్రిచ్ నోర్జే, తబ్రేజ్ షంసీ.

## ప్రాక్టీస్ లేకుండానే..

ఫైనల్ పోరుకి ముందు భారత జట్టు ఓ కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణంగా.. ప్రధాన మ్యాచ్‌లు ఆడటానికి ముందు ఏ జట్టైనా ప్రాక్టీస్ సెషన్స్ నిర్వహిస్తుంది. ప్రధాన మ్యాచ్‌ల్లో ఆటగాళ్లందరూ సమర్థవంతంగా రాణించాలన్న ఉద్దేశంతోనే.. ఇలా ప్రాక్టీస్ చేస్తారు. అయితే.. టీమిండియా మేనేజ్‌మెంట్ మాత్రం వరల్డ్‌కప్‌కి ముందు ప్రాక్టీస్ సెషన్‌ని రద్దు చేసింది. తమ జట్టు ఆటగాళ్లు ఎలాంటి గాయాల బారిన పడకుండా ఉండటానికే ఈ నిర్ణయం తీసుకుంది. సెమీ ఫైనల్‌కి, ఫైనల్ మ్యాచ్‌కి కేవలం ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉంది కాబట్టి.. ఆటగాళ్లకు గాయాలు తగిలితే వాటి నుంచి వెంటనే కోలుకోలేరు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకునే.. ప్రాక్టీస్ సెషన్స్‌ను క్యాన్సిల్ చేయడం జరిగింది.

కానీ.. సౌతాఫ్రికా జట్టు మాత్రం ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొంది. నెట్స్‌లో ఆటగాళ్లందరూ తీవ్రంగా శ్రమించారు. సెమీ ఫైనల్స్ ద్వారా వారికి కొంత ఎక్కువ సమయం దొరికింది కాబట్టి.. ప్రాక్టీస్ చేయడానికి వీలు దొరికింది. దీనికితోడు.. సౌతాఫ్రికా జట్టు చరిత్రలోనే తొలిసారి ఫైనల్స్‌కు చేరుకుంది. ఇంతవరకూ ఒక్క కప్ కూడా గెలవని ఆ జట్టు.. ఈసారి సమిష్టి కృషితో ఫైనల్స్‌కు చేరుకుంది. టైటిల్ నెగ్గేందుకు ఒక్క అడుగు దూరంలోనే ఉంది కాబట్టి.. ఎలాగైనా మ్యాచ్ గెలిచి, చరిత్ర సృష్టించాలని చూస్తోంది.

## వర్షం వస్తే..?

టీ20 వరల్డ్‌కప్‌లో ఇవాళ ఇండియా, సౌతాఫ్రికా మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనున్నది. అయితే బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో ఇవాళ వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. దీంతో మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు తెలుస్తోంది. సెమీస్‌లో ఇంగ్లండ్‌పై ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌పై సౌతాఫ్రికా విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో రెండు జట్లూ ఇప్పటి వరకు ఓటమి చవిచూడలేదు. దీంతో పోరు ఆసక్తికరంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. కానీ వెదర్ ఎలా ఉంటుందో అన్న టెన్షన్ మొదలైంది. వర్షం పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో విజేతను ఎలా ప్రకటిస్తారో తెలుసుకుందాం. ఒకవేళ ఇవాళ బ్రిడ్జ్‌టౌన్‌లో వర్షం పడినా.. ఫైనల్ కోసం రిజర్వ్ డేను ఉంచారు. ఒకవేళ రిజర్వ్ డే రోజున కూడా వర్షం వస్తే, అప్పుడు మ్యాచ్‌ను రద్దు చేయాల్సి ఉంటుంది. రేపు కూడా 99 శాతం ఆకాశం మేఘావృతమై ఉంటుందని వెదర్ రిపోర్టు చెబుతోంది. ఆదివారం కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉన్నది. ఒకవేళ ఆదివారం కూడా వర్షం వల్ల మ్యాచ్ రద్దు అయితే అప్పుడు సౌతాఫ్రికా, ఇండియా జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటిస్తారు.

## క్వార్టర్స్‌లో గాయత్రి- ట్రీసా జోడీ



యూఎస్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో గాయత్రి గోపీచంద్‌ట్రీసా జాలీ జోడీ సత్తాచాటుతోంది. మహిళల డబుల్స్ విభాగంలో అదిరే ప్రదర్శనతో క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ప్రిక్వార్టర్స్‌లో చైనీస్ తైపీకి చెందిన సీ షాన్‌హంగ్ జు జంటను 1621, 2111, 2119తో చిత్తుగా ఓడించింది. తొలి గేమ్‌ను చేజార్చుకున్నప్పటికీ తర్వాత గాయత్రి ట్రిసా జంట పట్టుదలతో పోరాడింది. రెండో గేమ్‌లో ప్రత్యర్థిపై సంపూర్ణ ఆధిపత్యం చెలాయించింది. ఇక నిర్ణయాత్మక గేమ్‌లో ఎలాంటి పొరపాటు చేయకుండా మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. క్వార్టర్ ఫైనల్‌లో గాయత్రిట్రిసా జోడీ ఆరో సీడెడ్, జపాన్ ద్వయం రుయి హిరోకామియునా కటోతో తలపడనుంది.

## మహిళల టెస్టు క్రికెట్‌లో వరల్డ్ రికార్డు

### అత్యధిక స్కోర్ చేసిన భారత జట్టు




మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో టీమిండియా జట్టు సరికొత్త రికార్డును క్రియేట్ చేసింది. మహిళ క్రికెట్‌లో ఇండియా అత్యధిక స్కోరును నమోదు చేసింది. దక్షిణాఫ్రికాతో చెన్నైలో జరుగుతున్న ఏకైక టెస్టు తొలి ఇన్నింగ్స్‌ను ఇండియా ఆరు వికెట్ల నష్టానికి 603 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. తొలి రోజు తొలి ఇన్నింగ్స్‌లో 525 రన్స్ చేసిన ఇండియా, రెండవ రోజున మరో 78 రన్స్ జోడించి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో టెస్టు చరిత్రలోనే అత్యధిక టీమ్ స్కోరు చేసిన జట్టుగా ఇండియా నిలిచింది. గతంలో ఆస్ట్రేలియా 9 వికెట్ల నష్టానికి 575 రన్స్ చేసింది. ఆ అత్యధిక స్కోరును ఇవాళ ఇండియా దాటేసింది. ఇండియన్ ఇన్నింగ్స్‌లో షఫాలీ వర్మ డబుల్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. షఫాలీ, స్మృతీ మంధాన తొలి వికెట్‌కు అత్యధికంగా 292 రన్స్ జోడించారు. స్మృతీ మంధాన 149 రన్స్ చేసి ఔటైంది. భారత వుమెన్ బ్యాటర్లలో రోడ్రిక్స్ 55, హర్మన్‌ప్రీత్ 69, రిచా ఘోష్ 86 రన్స్ చేశారు.